పత్రికాప్రకటన కాకినాడ, అక్టోబర్ 1, 2018.

## ఈ నెల 5, 6తేదీల్లో ముఖ్యమంత్రి పర్యటన

– జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా.

ఈ నెల5,6 తేదీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలో పర్యటించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారని కలక్టరు కార్తికేయ మిశ్రా తెలిపారు. సోమవారంనాడు కాకినాడ కలక్టరేట్‌లో వివిధ శాఖల జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలక్టర్ మాట్లాడుతూ గత నెలలో జరగవల్సి వాయిదా పడ్డ ముఖ్యమంత్రి పర్యటన యధావిధిగా ఈ నెల 5,6 తేదీల్లో జరుగుతుందని, ఈ మేరకు సంబంధిత అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో భాగంగా 5వ తేదీన గోకవరం మండలం మల్లవరంలో జరిగే గ్రామదర్శిని కార్యక్రమంలో పాల్గొంటారని, అనంతరం హెలికాప్టర్ ద్వారా ఏలేరు రిజర్వాయరును పరిశీలిస్తారన్నారు. తదుపరి జగ్గంపేట మండలం రామవరంలో పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ఫేజ్-2 పనులను ప్రారంభిస్తారన్నారు. అనంతరం జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. అదే రోజు సాయంత్రం జగ్గంపేట నుండి బయలుదేరి కత్తిపూడి చేరుకుని అక్కడ నుండి కాకినాడ వరకు చేపట్టిన జాతీయ రహదారి 216 మొదటి విడత రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తారన్నారు. రాత్రికి కాకినాడ ఆర్ అండ్ బి అతిధి గృహానికి చేరుకొని అక్కడ బస చేస్తారని ఆయన తెలిపారు. 6వతేదీన కాకినాడలో జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని కలక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన పనులను ఆయా శాఖల అధికారులు వెంటనే చేపట్టాలని, ఈ మేరకు రోడ్లు భవనాల శాఖ అధికారులు, పంచాయతీ రాజ్, ఆయా మండలాల ప్రత్యేకాధికారులు, మల్లవరం, రామవరం, జగ్గంపేటలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు.

**యువ నేస్తం ప్రారంభం ః-**

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన యువ నేస్తం కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలలో మంగళవారం నాడు ప్రారంభించనున్నట్లు కలక్టరు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించాలని, మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని నేరుగా ప్రసారం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలక్టర్ ఆదేశించారు.

**అన్ని కార్యాలయాల్లో ఇ-ఆఫీసు అమలు చేయాలిః-**

అన్ని కార్యాలయాల్లో ఇ-ఆఫీసులోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలని కలక్టరు ఆదేశించారు. క్రొత్తగా మంజూరైన 42 అంగన్‌వాడీ భవనాలు పనులు చేపట్టాలని జిల్లా కలక్టర్ తెలిపారు. ఈ మేరకు గ్రామ పంచాయతీ స్థలాలు గుర్తించి పనులు ప్రారంభించాలన్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైయినేజ్, సిసి రోడ్డు పనులను ఎక్కువగా చేపట్టాలని ఎఫ్‌టిఓ స్టాటస్ పెరగాలని పంచాయతీరాజ్ ఎస్ఇ ని కలక్టరు ఆదేశించారు. ఫారెస్ట్, పంచాయతీరాజ్, డిఆర్‌డిఏ, గిరిజన సంక్షేమ శాఖలు సమన్వయంతో పని చేసి ఇచ్చిన లక్ష్యాలు సాధనకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ నెల 10వ తేదీ నాటికి 40 గోకులంలు నిర్మాణాల్లో ప్రగతికనపర్చాలన్నారు. గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలు, డబ్ల్యూబిఎం రోడ్లు, కాంపౌండ్ వాల్స్ , ఫిష్ పాండ్స్ తదితర పనులపై కలక్టరు సమీక్షించి చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలక్టర్ ఎ.మల్లిఖార్జున , జేసి-2 సిహెచ్.సత్తిబాబు, డిఎఫ్ఓ నందనీ సలారియా , వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరలు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )